నేడు తిరుపతికి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి రాక

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

ఈనెల 27 నుండి 29 వరకు భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డాక్టర్ ధనంజయ వై.చంద్రచూడ్ తిరుపతి జిల్లాలో పర్యటించ నున్నారని కలెక్టర్ కె. వెంకటరమణారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. భారత సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఈనెల 27న ఉదయం 9:45 గంటలకు ఢిల్లీ నుండి విమానంలో బయలుదేరి మధ్యాహ్నం 1.35 గంటలకు తిరుపతి ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్‌కు చేరుకుంటారని, అక్కడ నుండి రోడ్డు మార్గాన తిరుమల చేరుకుని రాత్రికి అక్కడే బస చేసి 28 న తిరుమల శ్రీవారిని కుటుంబ సమేతంగా దర్శించుకుంటారు. రాత్రి అక్కడే బస చేసి మరుసటి రోజు గురువారం సాయంత్రం 5.40 కు తిరుపతి ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ నుండి బయలుదేరి విజయవాడకు వెళ్ళనున్నారని తెలిపారు.

పింఛన్లకు ఎసరు...!

- పరిశీలన పేరుతో కోతలు
- నోటీసు అందుకుంటూ వృద్ధుడు మృతి

ప్రజాశక్తి - చిత్తూరుఅర్బన్

అనర్హులున్నారంటూ ప్రభుత్వం సామాజిక పింఛన్లకు కోత విధించేందుకు రంగం సిద్ధం చేసింది. ఈ మేరకు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని పింఛన్‌దార్లకు సచివాలయ సిబ్బంది ద్వారా నోటీసులు జారీ చేస్తున్నారు. ప్రభుత్వం వెరిఫికేషన్ పేరుతో సామాజిక ఫించన్లలో భారీ కోతలు విధిస్తోందని ప్రతిపక్ష నేతలు ఆరోపిస్తున్నారు. ఆర్థిక స్థితిగతులు పెరిగాయని, కరెంట్ బిల్లు అధికంగా వస్తోందని, నాలుగు చక్రాల వాహనాలున్నాయని, ఇన్‌కమ్‌ట్యాక్స్ చెల్లింస్తున్నారంటు ఇప్పటి వరకు వస్తున్న పింఛన్ ఆపేందుకు రాష్ట్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందంటున్నారు. పింఛన్ దారులను అర్హులుగా గుర్తించినప్పుడు ఇవేవి గుర్తించాలేదా అంటూ ప్రశ్నిస్తున్నారు. నాడు అర్హులు నేడు అనర్హులుగా ఎలా మారిపోయారో స్పష్టం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని మాజీ మంత్రి, తెలుగుదేశం నాయకులు అమరానాధరెడ్డి సోమవారం టిడిపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరులు సమావేశంలో ప్రశ్నించారు. అనర్హత పేరుతో ఒక్క ఫించన్ తొలగించినా ఉద్యమం తప్పదని సిపిఎం నేతలు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

రాష్ట్రవ్యాప్తంగా వెరిఫికేషన్ పేరుతో 15 లక్షలకు పైగా ఫించన్ల కోతకు రంగం సిద్ధం చేస్తున్నట్లు ఆరోపనలు వస్తున్నాయి. చిత్తూరు కార్పొరేషన్ పరిధిలో ప్రతి డివిజన్‌లో 150 నుంచి 200 ఫించన్లు తగ్గించే కుట్రలు చేస్తున్నారని పలమనేరు మున్సిపాలిటీ పరిధిలో ఒక్క వార్డులో 200 మందికి నోటీసులు జారీ చేసి తొలగించే ప్రయత్నం జరుగుతోందంటున్నారు. పింఛన్ పెంపు పేరుతో రాష్ట్ర ప్రభుత్వం కుదింపు ప్రయత్నం చేస్తోందని నోటీసులు జారీ చేసిన వారు ఫించన్‌కు అర్హతలు చూపుతూ 15 రోజుల్లో తమ వద్ద ఉన్న ఆధారాలు సంబంధిత ఎంపిడిఒ, మున్సిపల్ కార్యాలయ అధికారుల వద్ద నిరూపించుకోవాల్సి ఉంటుంది.

పళణిశెట్టియార్ నివాసం ఉంటున్న పెంకుట్టిల్లు, పింఛన్ అర్హత నిరూపించుకోవాలంటూ నోటీసు అందుకొని మృతి చెందిన పళణి శెట్టియార్

ఇవి ఉంటే అనర్హులే..

1. విద్యుత్ కన్నెన్లు మూడు.
2. 300 యూనిట్లకు మించి విద్యుత్ బిల్లు.
3. ఇన్‌కంమ్‌ట్యాక్స్ పేయర్స్ ఇంట్లో ఉన్నా..
4. 1000 గజాలకు మించి ఇంటి స్థలం, ఇల్లు ఉన్నా.
5. నాలుగు చక్రాల వాహనం ఉన్నా.

నోటీసులు అందుకొని కుప్ప కూలి వృద్ధుడు మృతి

చిత్తూరు కార్పొరేషన్ పరిధిలోని 20వ డివిజన్ ఇరువారానికి చెందిన పళణి శెట్టియార్ (79) గత 8 సంవత్సరాలుగా సామాజిక ఫించన్ పొందుతున్నాడు. భార్య, కుమారుడు ఉన్నారు. కుమారుడు ఎలాంటి పని చేయకుండా ఇంట్లో ఉంటున్నాడు. వీరికి చిన్నాపాటి పెంకుటిల్లు మినహా ఎలాంటి ఆస్తులు లేదు. ప్రభుత్వం ఇచ్చే ఫించన్ డబ్బులతోనే జీవనం గడుపుతున్నారు. ఆదివారం ఫించన్ పొందేందుకు అర్హత నిరూపించుకోవాలంటూ వాలంటీర్ పళణి శెట్టియార్ ఇంటి వద్దకు వచ్చి నోటీసు ఇచ్చింది. ఇక పై ఫించన్ రాదేమోనన్న ఆందోళనతో నోటీసులు అందుకున్న పళణిశెట్టియార్ అక్కడిక్కడే కుప్పకూలిపోయాడు. వెనువెంటనే చికిత్స కోసం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందిన్నట్లు వైద్యులు ధృవీకరించారు. తమ కుటుంబానికి ఆసరాగా ఉన్న ఫించన్ రాదేమో అన్న ఆందోళనతోనే పళణి శెట్టియార్ మృతి చెందారని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

జిల్లాలో సమాజిక పింఛన్లు -ఇలా....

వృద్దాప్య ఫించన్లు 1,45, 374, వింతంతు 50,493, చేనేత 3,108, వికలాంగ 27,947, అభయ హస్తం 9,913, కల్లుగీత కార్మికులు 549, హిజ్రాలు 27, బంటరి మహిళ 6,99, మత్యకార 225, దీర్ఘకాలిక మాత్ర పిండాల వ్యాధిగ్రస్తులు 364, డప్పు కళాకారులు 364, చర్మకారులు 701, వివిధ రకాల దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు 2, 963, కళాకారులు 89, సైనిక వెల్ఫర్ ఫించన్లు 77 మొత్తంగా జిల్లాలో వివిధ కేటగిరీల్లో ఫించన్ పొందుతున్నా వారు 2,52, 741 మంది .

కుప్పం భూములను సస్యశ్యామలం చేస్తాం : పెద్దిరెడ్డి

ప్రజాశక్తి - పుంగనూరు

గత ఆరు రోజులుగా పుంగనూరు మండలంలో నిర్వహిస్తున్న పల్లెబాట కార్యక్రమంలో ప్రజలు వైసిపి ప్రభుత్వానికి బ్రహ్మరథం పడుతున్నారని మంత్రిపెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. పుంగనూరు మండలంలో మంత్రి పల్లెబాట కార్యక్రమాన్ని సోమవారం ఆరో రోజు నిర్వహించారు. మండలంలోని నొక్కుంది, ఏతూరు, కుమ్మరనత్తం, గుడిసిబండ గ్రామ పంచాయతీల్లో సందర్శించారు. ఈనెల 22న ప్రారంభించిన పల్లెబాట కార్యక్రమం సోమవారంతో ముగిసింది. 158 గ్రామాలను సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రివర్యులు ప్రవేశపెట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాల లబ్దిదారులు తాము పర్యటిస్తున్న గ్రామాల్లో తమకు బ్రహ్మరథం పట్టారన్నారు. సంక్షేమ పథకాల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారని తెలిపారు. జిల్లాలోని పడమటి మండలాలు కరువు ప్రాంతాలుగా, వెనుకబడిన ప్రాంతాలుగా ఉండేవని, వై.యస్.జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత సమద్ధిగా వర్షాలు పడడంతో ప్రాజెక్టులు నిండాయని, తాగునీటికి, సాగునీటికి ఉన్న ఇబ్బందులు తొలగుతున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి ఈ ప్రాంతాలను వెనుకబడిన ప్రాంతాలుగా గుర్తించి తన సొంత జిల్లాలోని గండికోట రిజర్వాయర్ నుండి హంద్రీ నీవాకు నీరు అందించే కార్యక్రమాన్ని చేపట్టారని, అది శీఘ్రగతిన పూర్తి అయ్యేలా చొరవ చూపుతున్నారని, దీని ద్వారా కుప్పం వరకు సాగునీటిని అందించడం జరుగుతుందని తెలిపారు. కుప్పంలో తాగు నీరు, సాగు నీరు అవసరాలను నీటిని నిల్వ చేసుకునేందుకు రెండు ప్రాజెక్ట్ లను నిర్మించడం జరుగుతున్నదని తెలిపారు. ఇదికాక తంబళ్లపల్లి నియోజకవర్గం ముదివేడులో ఒక ప్రాజెక్ట్ ను, పుంగనూరు నియోజకవర్గంలో సుగాలిమిట్ట వద్ద నేతిగుంట్లపల్లె రిజర్వాయర్, సోమల మండలం ఆవులపల్లె వద్ద సీతమతల్లి రిజర్వాయర్ నిర్మాణం జరుగుతున్నదని, ఈ ప్రాజెక్ట్ ల ద్వారా తాగు, సాగునీరు అందించుటకు ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. రాష్ట్రంలో ప్రత్యేకంగా 8 జిల్లాలకు తాగునీటిని అందించుటకు ప్రణాళికలు రూపొందించడం జరిగిందని, ఈ జిల్లాలో పడమటి ప్రాంత మండలాలకు తాగునీరు అందించడం జరుగుతుందని తెలిపారు. దీని ద్వారా రాబోవు సంవత్సర కాలంలో ప్రతి గ్రామంలో ఓవర్ హెడ్ ట్యాంక్ లను నిర్మించి ప్రతి ఇంటికి తాగునీటి కుళాయిలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. పుంగనూరు నియోజకవర్గం పరిధిలో 10 వేల ఎకరాల భూమిని సెజ్ కింద ఏర్పాటు చేయడం జరుగుతున్నదని, ఇందులో 220 కేవి సబ్ స్టేషన్ ను నిర్మించడం జరుగుతుందని తెలిపారు. 600 ఎకరాల భూమిని శ్రీకాళహస్తి పైప్స్ పరిశ్రమ నిర్మాణానికి కేటాయించడం జరిగిందని తెలిపారు. సెజ్ ఏర్పాటు ద్వారా పరిశ్రమలకు రాయితీలు కల్పించడం జరుగుతున్నదని,బెంగుళూరుకు అతి సమీపంలో ఈ సెజ్ ఏర్పాటు చేయడం ద్వారా పరిశ్రమల ఏర్పాటుకు అనుకూలంగా ఉంటుందని, అవసరమైన ప్రభుత్వ అనుమతులను జాప్యం లేకుండా ఇవ్వడం ద్వారా పరిశ్రమల ఏర్పాటుకు మార్గం సుగమం చేస్తున్నామన్నారు., పారిశ్రామికవేత్తలు పరిశ్రమలు ఏర్పాటు చేయాలని కోరారు. తద్వారా ఈ ప్రాంతంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఒక్కొక్కటి రూ.21.80 విలువ గల రైతు భరోసా కేంద్రాలను నెక్కొండి, ఏతూరు, కుమ్మరనత్తం, గుడిసిబండలలో, రూ.17.5 లక్షలతో ఏతూరులో నిర్మించిన వై.ఎస్.ఆర్ హెల్త్ క్లినిక్, కుమ్మరనత్తంలో రూ.40 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమములో చిత్తూరు ఎంపి ఎన్. రెడ్డెప్ప, పలమనేరు ఆర్డిఓ శివయ్య, రాష్ట్ర జానపద కళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కొండవీటి నాగభూషణం, పలమనేరు, కుప్పం, మదనపల్లి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ వెంకట్ రెడ్డి యాదవ్, మున్సిపల్ చైర్మన్ అలీం భాష, ఎంపీపీ భాస్కర్ రెడ్డి, జడ్పీటీసీ జ్ఞాన ప్రసూన, ఏఎంసీ చైర్మన్ నాగరాజు రెడ్డి, నాయకులు పెద్దిరెడ్డి, చంద్రారెడ్డి యాదవ్, తహశీల్దార్ సీతారాం, ఎంపీడీఓ రాజేశ్వరి పాల్గొన్నారు.

సచివాలయాన్ని తనిఖీ చేసిన జెడ్పి సిఇఒ

20వ డివిజన్ సచివాలయాన్ని తనిఖీ చేస్తున్న జెడ్పి సిఇఒ

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: జిల్లా పరిషత్ సిఇఒ ప్రభాకర్‌రెడ్డి సోమవారం 20వ డివిజన్ ఇరువారం సచివాలయాన్ని తనిఖీ చేశారు, వార్డు సచివాలయము నందు డిస్ప్లే చేసిన సంక్షేమ పథకాలు , అర్హులైన లబ్ధిదారుల జాబితాను పరిశీలించి , అప్డేట్ లిస్ట్ ను , వాల్ పోస్టర్ లను డిస్ప్లే బోర్డు నందు పెట్టాలని వార్డు సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. రోజు వారీ స్పందన , గ్రీవెన్స్ లను వెంటనే పరిష్కరించి , విధులందు అప్రమత్తంగా ఉండాలని సిబ్బందిని ఆదేశించారు. వార్డు సచివాలయము ముందర సచివాలయము నేమ్ బోర్డు లేకపోవడాన్ని గమనించి ,వెంటనే నేమ్ బోర్డు పెట్టాలని వార్డు సచివాలయ సిబ్బందికి తెలిపారు. సచివాలయ కో ఆర్డినేటర్ షణ్ముగం , వార్డు సచివాలయ సిబ్బంది పురుషోత్తం, హరికష్ణ, రెడ్డి సత్య పాల్గొన్నారు.

అధికారులకు సిపిఎం అభినందనలు

చిత్తూరుఅర్బన్: జిల్లా కేంద్రమైన కలెక్టరేట్ వద్ద నుండి రెడ్డి గుంట గంగాసాగరం రోడ్లు మరమ్మతులు చేపట్టాలని వారం క్రితం కలెక్టరేట్‌కి సీపీఎం విన్నవించిందని సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు తెలిపారు. సోమవారం స్పందన కార్యక్రమం సందర్భంగా రోడ్లు వేస్తున్న పరిస్థితి గమనించి దీనిపై ఆయన స్పందిస్తూ స్పందించిన జిల్లా అధికారులకు సిపిఎం చిత్తూరు జిల్లా కమిటీ అభినందనలు తెలియజేస్తుందని తెలిపారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా వెంటనే స్పందించిన అధికారుల తీరు శభాష్ అన్నారు. ఇదే విధంగా అన్ని రకాల సమస్యలపై అన్ని రకాల డిపార్ట్మెంట్ అధికారులు స్పందించాలని ఆయన తెలిపారు.

సిపిఎం వినతితో కలెక్టరేట్ ఎదుట రోడ్డు మరమ్మతు చేసిన అధికారులు

గృహ నిర్మాణాలను వేగవంతం చేయండి

చిత్తూరుఅర్బన్: నవరత్నాలలో భాగంగా ఇల్లు లేని ప్రతి ఒక్కరికీ ఇంటి సౌకర్యాలను కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని, వచ్చే నెలలోపు ఎనిమిది వేల గృహ నిర్మాణాలను పూర్తిచేసేలా ప్రణాళికలు రూపొందించుకోవాలని ఇన్చార్జి కలెక్టర్ ఎస్. వెంకటేశ్వర్ అన్నారు. సోమవారం సాయంత్రం ఇంచార్జ్ కలెక్టర్ కలెక్టర్ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎంపీడీవోలు, గృహ నిర్మాణ శాఖ అధికారులు, సచివాలయ ఇంజనీరింగ్ సిబ్బందితో వీడియో కాన్ఫరెన్స్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే జిల్లాలో 17,497 గహ నిర్మాణాలను పూర్తి చేయడం జరిగిందని, వచ్చే జనవరి 20 లోపున మరో ఎనిమిది వేల గహ నిర్మాణాలను పూర్తి చేయాలని లక్ష్యాలుగా చేసుకున్నారని, ఈ లక్ష్యాలను చేరుకునేందుకు ప్రణాళికలు రూపొందించుకోవాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన నిర్మాణాలకు సంబంధించి ఎట్టి పరిస్థితులలోనూ బిబిఎల్ పరిధిలో లేకుండా స్టేజి కన్వర్షన్ చేయాలని అన్నారు.

నేడు ద్వైవార్షిక నవరత్నాల పథకాల లబ్ధి

చిత్తూరుఅర్బన్:రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు నవరత్నాలు కింద ఈ ఆర్థిక సంవత్సరం సంక్షేమ క్యాలెండర్ మేరకు ప్రతి సంవత్సరం ప్రతి ఆరు మాసాల్లో అర్హత కలిగిన లబ్దిదారులకు గతంలో అర్హత ఉండి మిగిలిపోయిన లబ్ధిదారులకు లబ్ధి చేకూర్చేందుకు ఈ నెల 27 న మంగళ వారం రాష్ట్ర ముఖ్యమంత్రి వై. ఎస్.జగన్ మోహన్ రెడ్డి తాడేపల్లి క్యాం పు కార్యాల యం నుండి ఉ.11 గంటలకు వర్చువల్ విధానంలో ప్రారంభి స్తారని ఇంచార్జి కలెక్టర్, జెసి డాక్టర్ ఎస్.వెంకటే శ్వర్ సోమవారం ఒక ప్రకటన లో తెలి పారు. వివిధ పథకాలైన వై ఎస్ ఆర్ చేయూ త, వై ఎస్ ఆర్ ఇబిసి నేస్తం, జగనన్న చేదోడు, అమ్మ ఒడి , వైఎస్సార్ మత్స్య కార భరోసా, కాపు నేస్తం, వాహన మిత్ర, నేతన్ననేస్తం, జగనన్న విద్యా దీవెన, వసతి దీవెనతదితర పథకాల లబ్ధి కి సంబంధించి ముఖ్య మంత్రి వీడియో కాన్ఫరెన్స్‌కు జిల్లా సచివాలయం నుండి రాష్ట్ర ఉపముఖ్య మంత్రి కె.నారాయణస్వామి, రాష్ట్ర అటవీ, విద్యుత్,పర్యావరణ,శాస్త్రసాంకేతిక భూగర్బ గనుల శాఖ మాత్యులు డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక యువజనాభివృద్ధి శాఖ మంత్రి ఆర్.కె. రోజా, రాజంపేట, చిత్తూరు ఎంపీలు పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి, ఎన్. రెడ్డప్ప, జడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, ఇన్చార్జి కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ పాల్గొంటారని తెలిపారు.

సైనిక సంక్షేమానికి డిఆర్‌డిఎ విరాళం

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: దేశ రక్షణ కోసం నిరంతరం శ్రమిస్తున్న వీర సైనికుల కోసం మహిళా సంఘాల వారు భారీ ఎత్తున విరాళం అందించడం ఆనందకరమైన విషయం అని జిల్లా ఇంచార్జి కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్ అన్నారు.సోమవారం సాయంత్రం మహిళా సంఘాల వారు పంపిన 3.5లక్షల రూపాయల చెక్కును డి ఆర్ డి ఎపిడి, డి.ఎం.కే తులసి ఇంచార్జి కలెక్టర్,డి ఆర్ఓ ఎన్ రాజశేఖర్‌ల చేతుల మీదుగా జిల్లా సైనిక్ వెల్ఫేర్ అధికారి విజయ శంకర్ రెడ్డికి అందించారు.

సైనిక సంక్షేమానికి విరాళం అందిస్తున్న డిఆర్‌డిఎ పీడీ తులసి

ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించండి

కలెక్టరేట్ ఎదుట ఎపిటిఎఫ్1938 ధర్నా

కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న ఉపాధ్యాయులు

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ సోమవారం కలెక్టరేట్ ఎదుట ఎపిటిఎఫ్ 1938 నేతృత్వంలో ధర్నా నిర్వహించారు. ఉపాధ్యాయుల ఆందోళనకు ఎపి ఎన్‌జీవో సంఘం జిల్లా అధ్యక్షులు రాఘవులు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ధర్నానుద్దేశించి ఎపిటిఎఫ్ నాయకులు కిరణ్, నాధముని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్‌ను రద్దు చేయాలన్నారు. పిఎఫ్, ఎపిజిఎల్ఐ ఋణాలను మంజూరు చేయాలని, యాప్‌ల భారాన్ని తగ్గించి సిఫారసు బదిలీల ఆలోచనను విరమించుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు దాచుకున్న పిఎఫ్, గ్రూపు ఇన్సురెన్స్ డబ్బుల రుణాలను వెంటనే మంజూరు చేయాలన్నారు. డిఎ బకాయిలను విడుదల చేసి, మెడికల్ రియంబర్స్‌మెంట్‌ను మంజూరు చేయాలన్నారు. సిపిఎస్ ఉద్యోగుల 10 నెలల మ్యాచింగ్ గ్రాంట్ 1700 కోట్లు ఎన్ఎస్‌డిఎల్‌కు జమకాలేదని, పదవీ విరమణ తరువాత ఉద్యోగులు ప్రశాంత జీవితం గడిపేలా పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అనర్హులు ఉంటే కారణాలు చెబుతాం

ఇన్‌ఛార్జి కలెక్టర్ వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి -చిత్తూరుఅర్బన్:

ప్రజల సంక్షేమం కోసం రాష్ట్రప్రభుత్వం అనేక కార్యక్రమాలను చేపడుతోందని, అర్హులైన ఏ ఒక్కరికి సంక్షేమ పథకాలకు దూరం చేయాలని భావించడం లేదని, నాడు నేడు పథకం కింద పాఠశాలలో పనులకు సంబంధించిన బిల్లులను వెంటనే అప్లోడ్ చేయాలని, పాఠశాల విద్యార్థులకు పంపిణీ చేయాలని భావించిన ట్యాబ్ లను 28 సాయంత్రం లోపల విద్యార్థులకు పంపిణీ చేయాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఎస్. వెంకటేశ్వర్ అన్నారు. సోమవారం సాయంత్రం ఇంచార్జ్ కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎంపీడీవోలు, ఎంఈఓ లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ను జిల్లా విద్యాశాఖ అధికారి విజయేంద్రరావుతో కలసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పింఛన్లకు సంబంధించి కొంత మందికి నోటీసులు ఇవ్వడం జరిగిందని, అయితే అది చివరిది కాదని, అర్హతను గురించి విచారణ చేయడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన వారి వివరాలను రెండు రోజుల లోపల తిరిగి అప్లోడ్ చేయాలని, ఎవరైనా అనర్హ తకు గురి అయితే అందుకు సంబంధించిన వివరాలను ఎంపీడీవోలు లేదా మున్సిపల్ కమిషనర్లు వారికి చెప్పాల్సి ఉంటుందని అన్నారు. లబ్ధిదారునికి కావాల్సిన సర్టిఫికెట్ల విషయంలో తాసిల్దార్లు వెంటనే స్పందించి అందించాలని అన్నారు.

క్యాట్ ఫలితాల్లో కౌటిల్య విద్యార్థుల ప్రతిభ

స్టేట్ ఫస్ట్ ర్యాంకుతో 15మందికి ఆల్ ఇండియా ర్యాంకులు
లక్ష్యసాధనకు పట్టుదలతో కృషి చేయాలి: శ్రీధర్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): దేశ వ్యాప్తంగా విడుదల చేసిన క్యాట్ ఫలితాల్లో తిరుపతి నగర పరిధిలోని ఎంఆర్‌పల్లిలో గల కౌటిల్య ఇనిస్టిట్యూట్‌కు చెందిన విద్యార్థులు స్టేట్ ఫస్ట్ ర్యాంకుతో పాటు ఆల్ ఇండియా పరిధిలో 15 ర్యాంకులను సొంతం చేసుకున్నారని ఇనిస్టిట్యూట్ డైరెక్టర్ శ్రీధర్ తెలిపారు. సోమవారం స్టేట్ ఫస్ట్ ర్యాంకు, ఆల్ ఇండియా ర్యాంకులు సాధించిన తమ విద్యార్థులకు అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఐఐఎం బెంగళూరు వారు నిర్వహించిన పరీక్షకు 2 లక్షల మందికి పైగా కామన్ అడ్మిషన్ టెస్ట్‌కు హాజరయ్యారన్నారు. 99.62 పర్సంటైల్‌తో ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫస్ట్ ర్యాంకును రెడ్డప్ప గారి కేతన్ రెడ్డి, 99.39 పర్సంటైల్‌తో రెండవ టాపర్‌గా అముజూరు మహేశ్వర్, 98.56 పర్సంటైల్‌తో మూడవ టాపర్‌గా కరణం చందన, 97.94 పర్సంటైల్‌తో నాలుగో టాపర్‌గా టి.భార్గవి, 97.72 పర్సంటైల్‌తో ఐదవ టాపర్‌గా గౌతమ్ సాయి రెడ్డి, 96.62 పెర్సెంటైల్ తో ఆరవ టాపర్ గా దొండపాటి తన్మయి నిలిచారన్నారు. వీరందరూ కౌటిల్య ఇన్‌స్టిట్యూట్లో లాంగ్ టర్మ్ కోచింగ్ తీసుకొంటున్నారన్నారు. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్‌లో, టాప్ బిజినెస్ స్కూల్స్‌లో ఎంబీఏ పూర్తి చేసిన వారికి లక్ష నుండి కోటి రూపాయల వరకు వార్షిక వేతనాలను అందుకుంటారన్నారు. ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు.

గంజాయి అక్రమ రవాణాపై ఉక్కుపాదం

ప్రజాశక్తి-రేణిగుంట

జిల్లా వ్యాప్తంగా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతూ అక్రమంగా తరలిస్తూ పట్టుబడిన గంజాయిని జిల్లా ఎస్పీ పి. పరమేశ్వర రెడ్డి, వారి ఆదేశాల మేరకు సోమవారం గాజులమండ్యం శివారు ప్రాంతంలో దహనం చేశారు. డిసి శ్రీలత, డీఎస్ఈఓ, చిత్తూరు మధుమోహన్ రావ్, సెబ్ జాయింట్ డైరెక్టర్ ఏ.రాజేంద్ర, ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరిండెంట్లు స్వాతి, రవికుమార్ వారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సెబ్ జాయింట్ డైరెక్టర్ ఏ రాజేంద్ర మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశానుసారం గంజాయి, మత్తుపదార్థాలు, వాటి వలన కలిగే అనర్థాల గురించి యువతకు విద్యాలయాల్లో విద్యార్థులకు విస్తృతంగా ప్రచారంతో పాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఎక్కడైనా మత్తు పదార్థాలపై సమాచారం ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 14500కి సమాచారం అందించి పోలీసు వారికి సహకరించి యువత చెడు అలవాట్లకు లోను కాకుండా మీ వంతు

సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు, తిరుపతి జానకి రామ్ గూడూరు స్టేషన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్లు సిబ్బంది పాల్గొన్నారు.

పోలీస్ మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం

పోలీస్ మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందిస్తున్న ఎస్పీ

చిత్తూరుఅర్బన్: హోం గార్డ్స్ యూనిట్‌లో 28వ తేదీన విధులు నిర్వహిస్తూ అనారోగ్యం కారణంగా మరణించిన టి.సంతోషం సతీమణి వి.శ్యామలకు జిల్లా ఎస్.పి రిశాంత్ రెడ్డి సోమవారం ప్రభుత్వ ఎక్స్-గ్రేషియా ఫండ్ నుంచి 5 లక్షల రూపాయలు చెక్కు, సెంట్రల్ వెల్ఫేర్ ఫండ్ నుండి 15 వేల రూపాయల చెక్కులను అందజేస్తూ జాబ్ 'సి' కేటగరీ కింద ఉద్యోగం కల్పించారు. అలాగే ఈ ఏడాది ఏప్రిల్‌లో గుండె పోటు మరణించిన పి.ఉదయ్ కుమార్ భార్య వాణి కి కూడా జాబ్ 'సి' కేటగరీ నందు ఉద్యోగం కల్పించారు. మతుల భార్యలకు భరోసా ఇస్తూ పోలీస్ డిపార్టుమెంటు తరపున వారి కుటుంబానికి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు.

'స్పందన'కు వినతుల వెల్లువ

చిత్తూరుఅర్బన్:నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన "స్పందన" కార్యక్రమంలో 14 వినతులు అందినట్లు సహాయ కమిషనర్ గోవర్దన్ తెలిపారు. నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో నగర ప్రజలు వివిధ సమస్యలపై అధికారులకు వినతి పత్రాలు అందించారు. బిఎమ్ఆర్ గార్డెన్ వద్దనున్న స్మశాన వాటికను శుభ్రం చేయించాలని కో ఆప్షన్ సభ్యులు షకుర్, ముస్లిములు వినతి పత్రం సమర్పించారు. బాలాజీ నగర్లో మురుగునీటి కాలువ చిన్నదిగా ఉండడంతో నీరు రోడ్డు పైకి వస్తుందని చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరారు. స్పందన కార్యక్రమంలో మెప్మా -4, ప్రజారోగ్య విభాగం -4, ఇంజనీరింగ్ -2, రెవెన్యూ-2, టౌన్ ప్లానింగ్-2 వినతులు అందాయి. ఎంఈ ధనలక్ష్మీ, ఎంహెచ్వో డా.లోకేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో...

చిత్తూరుఅర్బన్ : స్పందనలో వచ్చే సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఇంచార్జి కలెక్టర్, జేసీ డా.ఎస్.వెంకటేశ్వర్ పేర్కొన్నారు. సోమవారం ఉదయం చిత్తూరు జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించే స్పందన కార్యక్రమంలో డి.ఆర్.ఓ ఎన్.రాజశేఖర్, జడ్పీ సీఈవో ప్రభాకర్ రెడ్డిలతో కలసి జిల్లా నలుమూలల నుండి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించారు. మొత్తం. 216 అర్జీలు అందాయి.

తిరుమలలో భక్తుల నిరసన

ప్రజాశక్తి-తిరుమల: నేడు శ్రీవారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం. ఇప్పటికే వైకుంఠ క్యూ కాంప్లెక్సుల్లో భక్తులు నిండిపోయారు. తిరుమంజనం కారణంగా స్వామివారి దర్శనం ఆలస్యం అయ్యే అవకాశంతో భక్తులను క్యూలైనులోకి టిటిడి అనుమతించకపోవడంతో ఎస్వీ మ్యూజియం వద్ద భక్తులు నిరసనకు దిగారు.

జిల్లా ఇన్‌ఛార్జి పీడీగా గంగాభవాని

ప్రజాశక్తి -యాదమరి: చిత్తూరు జిల్లా ఉపాధి హామీ పథక సంచాలకులుగా బి. గంగాభవాని బాధ్యతలు తీసుకున్నారు. పి డి గా వ్యవహరించిన చంద్రశేఖర్ ఉద్యోగోన్నతిపై బదిలీ కావడంతో ఉపాధి హామీ పథకంలో అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ గా పనిచేస్తున్న గంగాభవాని ఇన్చార్జి పీడీగా బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ప్రణాళికలను జిల్లాలోని మండలాల వారీగా ఉపాధి పనులు సంబంధించి 88 లక్షల 20వేల పని దినాలకు పనులు గుర్తించామన్నారు. ప్రస్తుత సంవత్సరంలో 63 లక్షల పని దినాలు లక్ష్యంగా ఉంటే జిల్లాలో 64 లక్షల 47 వేల పని దినాలు పూర్తి చేయడం జరిగింది. 100శాతం లక్ష్యాలను సాధించామని తెలిపారు. అత్యధికంగా ఉపాధి పనులు అక్టోబర్లో 3. 72 లక్షలు, నవంబర్లో మూడు లక్షలు, డిసెంబర్లో ప్రస్తుతం 1.72 లక్షలు పని దినాలు జరుగుతున్నాయని తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదికగా స్పందన

చిత్తూరుఅర్బన్: స్పందన ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం చేయొద్దని, సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పి రిషాంత్ రెడ్డి అన్నారు. స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, నిర్దేశించిన గడువులోగా ఫిర్యాదు దారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 17 ఫిర్యాదులు అందాయి.

వంగవీటి రంగకు ఘన నివాళి



చిత్తూరుఅర్బన్: సోమవారం వంగవీటి మోహన రంగ 34వ వర్ధంతి సందర్భంగా చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అన్నదాన కార్యక్రమం బలిజ కుటుంబ సభ్యులు చేశారు. ఈ కార్యక్రమంలో కాజూరు బాలాజీ, పూలచందు, యశ్వంత్, రెడ్డి గుంట కిషోర్, కోలా కిరణ్ పాల్గొన్నారు.కాజూర్ బాలాజీ మాట్లాడుతూ కాపు కులస్తులకు ఆశజ్యోతి వంగవీటి రంగా అని కొనియాడారు.

రాముడి ఆలయ నిర్మాణానికి రూ.12.5 లక్షల విరాళం

ప్రజాశక్తి - బైరెడ్డిపల్లి: దేవదొడ్డి గ్రామంలో శర వేగంగా జరుగుతున్న రాముడి ఆలయ నిర్మాణానికి బైరెడ్డిపల్లి మహతి ఫౌండేషన్ ఛైర్మన్ నాగరాజు చొరవతో 1992-1996 సంవత్సరంలో తిరుపతి ఎస్వీ యూనివర్సిటీలో ఆయనతో కలిసి ఇంజినీరింగ్ చదువుకున్న స్నేహితుడు వినయ్ ఆలయ నిర్మాణానికి రూ.12.5 లక్షల విరాళం అందించారు. దేవదొడ్డి గ్రామస్థులు దాతకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ బెంగళూరు సిటీకి చెందిన దంపతులు సత్యనారాయణ గుప్తా, సుశీల గుప్తా కుమారుడు వినయ్ రాముల ఆలయ నిర్మాణానికి అధిక మొత్తంలో విరాళం అందించడం సంతోషకరమని కొనియాడారు.

భక్తుల కోసం తాగునీటి బోరు

ప్రజాశక్తి-సోమల: సోమల సమీపంలోని బంగారు తిరుతిప్పలోని శ్రీవల్లి సమేత సుబ్రహ్మణ్యస్వామి ఆలయానికి జడ్పీ నిధులతో నూతన బోరు మంజూరు చేసినట్లు జడ్పీటీసీ అమాస కుసుమకుమారి తెలిపారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో జడ్పీ ఛైర్మన్ శ్రీనివాసులచే రూ.5 లక్షలతో ఆలయానికి నూతన బోరు, మోటారు, పైపులు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు తాగునీటి సౌకర్యం ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సోమవారం ఆలయ సమీపంలో నూతన బోరు డ్రిల్లింగ్‌ను మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ అమాస మోహన్, నాగేశ్వరరావు, ఎంపీపీ ఈశ్వరయ్య, యువ నాయకులు కుమార్ రాజా, వైస్ ఎంపీపీ ప్రభాకర్, ఆలయ ధర్మకర్త మేల్లాపి పద్మావతమ్మ రఘుపతి ప్రారంభించారు.

ప్రజలు కోవిడ్‌పై అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి- ఎన్ఆర్‌పురం: కోవిడ్‌పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని.. మాస్కులు తప్పకుండా ధరించాలని శ్రీరంగరాజపురం వైద్యాధికారి డాక్టర్ పల్లవి అన్నారు. ఇంటింటికీ వైద్య సేవలు కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని చొక్కమడుగు గ్రామంలో వైద్య సేవలు నిర్వహించారు. గ్రామంలో వద్ధులు, బాలింతలు, వికలాంగులకు సలహాలు, సూచనలు అందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ హరిప్రసాద్‌రెడ్డి, డాక్టర్ బాషా, ఏఎన్ఎంలు, ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

130 వృద్ధాప్య పింఛన్లు తొలగింపు

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: మండలంలోని వివిధ కారణాలచే 130 పింఛన్లను తొలగిస్తున్నట్లు లబ్ధిదారులకు నోటీసులు జారీ చేశారు. ఎంపీడీవో శ్రీధర్ మాట్లాడుతూ విద్యుత్తు వాడకం ఎక్కువగా ఉన్నందున పింఛన్లు, రేషన్ కార్డులను తొలగిస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వం నివేదికలు పంపిందని, నాలుగు చక్రాల వాహనం, రూ.12 వేలకు పైన జీతం తీసుకుంటున్న వారి కుటుంబ సభ్యులకు పెన్షన్లు తొలగిస్తున్నట్టు సమాచారం అందించామని తెలిపారు. వీరికి జనవరి నుంచి పింఛన్లు నిలుపుదల చేయనున్నట్లు పేర్కొన్నారు. నోటీసులు అందుకున్న బాధితులు పింఛన్లు తొలగించడం చాలా బాధాకరమని..పింఛన్లతో కడుపు నింపుకుంటున్న తమను ఆదుకోవాలని కోరుతున్నారు.

వైసీపీ నాయకుడి మృతికి నివాళి

ప్రజాశక్తి-ఎస్ఆర్ పురం : మండలంలోని మూలూరు గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు చెంగారెడ్డి సోమవారం మృతిచెందడంతో ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి, ఆర్టీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు విజయానందరెడ్డి భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన సోదరుడు వైసీపీ మండలాధ్యక్షుడు అనంతరెడ్డిని పరామర్శించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ చెంగారెడ్డి మృతి పార్టీకి తీరని లోటన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ రమణప్రసాద్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ గురువారెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ బాలసుబ్రహ్మణ్యంరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

జంగాలఅగ్రహారంలో పారిశుధ్యం అధ్వానం

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: మండలంలోని చప్పిడిపల్లి పంచాయతీ పరిధిలోని జంగాల అగ్రహారం ఎస్సీ కాలనీ పరిధిలో తాగునీటి ట్యాంకు సమీపంలోని వీధుల్లో పారిశుధ్యం అధ్వానంగా ఉంటోంది. రోడ్డుకిరువైపులా పిచ్చిమొక్కలు ఏపుగా పెరిగిపోవడంతో పాముల బెడదతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

విద్యార్థులకు ప్లేట్లు వితరణ

ప్రజాశక్తి-పెద్దపంజాణి: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు స్టీల్ ప్లేట్లను జడ్పీ ఛైర్మన్ శ్రీనివాసులు తనయుడు అమర్నాథ్ సోమవారం అందించారు. కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డప్ప మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత ఆశయాలు కలిగిన నాయకులను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. విద్యార్థులకు మధ్యాహ్నం భోజనానికి అవసరమైన ప్లేట్లు జిల్లా పరిషత్ ఛైర్మన్ శ్రీనివాసులు కుమారుడు అమరనాథ్ అందించడం సంతోషకరమన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి విద్యకు ప్రాధాన్యత ఇచ్చి ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేస్తున్నారన్నారు. విద్యార్థులు చదువుకొని తల్లిదండ్రులు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎంఈవో హేమలత, సర్పంచులు అఖిలాజాఫర్, రమేష్ బాబు, కుమారమ్మ, కుమార్‌రెడ్డి, సర్పంచ్ అరుణ మునిరాజ, చలమండలం సర్పంచ్ ఫాజీల లతీఫ్, నాయకులు రహమతుల్లా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఈవో ధర్మారెడ్డికి సీపీఎం మధు పరామర్శ

ప్రజాశక్తి-తిరుపతి: కుమారుడిని కోల్పోయిన టీటీడీ ఈవో ధర్మారెడ్డిని సీపీఎం మాజీ రాజ్యసభ సభ్యులు పెనుమల్లి మధు ఫోన్లో పరామర్శించారు. సోమవారం మధ్యాహ్నం పెనుమల్లి మధు ఈవో ధర్మారెడ్డికి ఫోన్ చేసి మాట్లాడారు.



అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి-శ్రీరంగరాజపురం: అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని.. ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని.. ప్రభుత్వ పథకాలు అందనివారంటే సచివాలయాల్లో సంప్రదించాలని, అన్ని ప్రజల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి అన్నారు. సోమవారం మండలంలోని శెట్టివానత్వం సచివాలయ పరిధిలో వేణుగోపాలపురం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అందుతున్నాయా.. లేదా అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై వివరించారు. ప్రభుత్వ కార్యక్రమాల కరపత్రాలను అందించారు. రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రిని ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ రమణప్రసాద్‌రెడ్డి, డీసీసీ బ్యాంకు డైరెక్టర్ బాలసుబ్రహ్మణ్యంరెడ్డి, సర్పంచ్ సంఘం అధ్యక్షుడు ఢిల్లీ, సర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డి, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

రామకుప్పం: రాష్ట్రంలోని పేదల సంక్షేమమే ధ్యేయంగా.. ప్రజల వద్దకే సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందని చిత్తూరు జిల్లా శాసనమండలి సభ్యుడు, కుప్పం నియోజకవర్గ వైసీపీ బాధ్యుడు కె.ఆర్.జె.భరత్ అన్నారు. సోమవారం ఆయన మండల పరిధిలోని చల్దిగానిపల్లి పంచాయతీలో రెండోరోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రజలు నవరత్నాలతో లబ్ధి చేకూరుతోందన్నారు. కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, జడ్పీటీసీ నితిన్ రాఘవరెడ్డి, మండల వైసీపీ కన్వీనర్ విజిలాపురం బాబురెడ్డి, కో కన్వీనర్ చంద్రారెడ్డి, కేనామాకనపల్లి సర్పంచ్ జయరామిరెడ్డి, మండల ప్రచార కార్యదర్శి కేశవరెడ్డి, మండల పరిషత్ అభివద్ధి అధికారి రాధాకష్ణ, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బడుల్లోనే మెరుగైన విద్య

ప్రజాశక్తి -పాలసముద్రం: ప్రైవేటు పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యను అందిస్తున్నారని వెంగళరాజుకుప్పం సర్పంచ్ లిల్లీ తెలిపారు. సోమవారం వెంగళరాజుకుప్పం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు చక్రధర్‌రావు విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్ సర్పంచ్ సుమన్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రొంపిచెర్ల: స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో ఎంపీపీ చిచ్చిల పురుషోత్తంరెడ్డి చేతుల మీదుగా సోమవారం విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. మండలంలో ఎనిమిదో తరగతి చదువుతున్న 281 మంది విద్యార్థులు, 47 మంది ఉపాధ్యాయులకు అందించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి విద్యార్థులకు విలువైన విద్యాబోధన అందించేందుకు ట్యాబ్‌లను అందిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీ రెడ్డీశ్వర్‌రెడ్డి, సర్పంచ్ ఇబ్రహీంఖాన్, ఎంఈవో హసన్‌బాషా, ఎంపీడీవో రాజేంద్ర, వైసీపీ నాయకులు సూర్యనారాయణరెడ్డి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సోమల: నంజంపేట ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకే ఎనిమిదో తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేస్తున్నారని ఎంపీపీ ఈశ్వరయ్య తెలిపారు. కార్యక్రమంలో అమాస మోహన్, నాగేశ్వరరావు, వైస్ ఎంపీపీ ప్రభాకర్, మాజీ ఎంపీపీ ఝాన్సీ లక్ష్మి, ఎంపీటీసీ జిన్నా, ప్రధానోపాధ్యాయురాలు కుసుమాంబ, విద్యార్థులు పాల్గొన్నారు.

టీడీపీతోనే రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్

ప్రజాశక్తి-రామకుప్పం: టీడీపీతోనే ఆంధ్ర రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్తు సాధ్యమని టీడీపీ మండలాధ్యక్షుడు ఆనందరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి రాజుపేట నరసింహులు పేర్కొన్నారు. సోమవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో రామకుప్పం పంచాయతీలో ఇటీవల నిర్వహించిన 'ఇదేమి ఖర్మ.. మన రాష్ట్రానికి' కార్యక్రమంలో ప్రజల ను చి వచ్చిన అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ పాలనతో ప్రజలు విసుగు చెంది రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు నిర్వహించినా టీడీపీకి పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారని.. గతంలో చంద్రబాబు నాయుడు చేసిన అభివద్ధి పనులే టీడీపీకి శ్రీరామరక్షగా నిలుస్తాయన్నారు. కార్యక్రమంలో పంచాయతీ అధ్యక్షుడు విజయ్ కుమార్‌రెడ్డి, మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి వెంకటాచలం, మండల తెలుగు యువత మాజీ అధ్యక్షుడు మనోహర్, నేతలు బాలరాజు సుబ్రీ, మంజునాథ్ , లింగాపురం మణి , వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

పెద్దపంజాణి: వైసీపీ ప్రభుత్వం ఏర్పడి మూడు సంవత్సరాలు గడుస్తున్నా రైతుల ప్రభుత్వం అని చెప్పుకునే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రైతులకు ఏమి చేశారో చెప్పాలని మాజీ మంత్రి ఎన్.అమర్నాథరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని ముత్తుకూరు గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో నిర్వహించిన 'ఇదేమి ఖర్మ.. మన రాష్ట్రానికి' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ఇంటింటా ప్రచారం నిర్వహించి రాష్ట్ర ఆర్థిక పరిస్థితులపై గత ప్రభుత్వంలో ఉన్న నిత్యావసర ధరలు.. ఈ ప్రభుత్వంలో ఉన్న ధరలకు వ్యత్యాసాన్ని వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలు నిత్యావసరాల ధరలు పెరిగి ఇబ్బందులు పడుతున్నారని.. చిన్న ఇల్లు కట్టుకోవాలంటే సిమెంటు, స్టీలు, ఇసుక ధరలు పెంచి మధ్యతరగతి ప్రజలకు భారంగా మారిందని అన్నారు. రాష్ట్రంలో ప్రజలు ఎన్నికలు ఎప్పుడు వచ్చినా వైసీపీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని జగన్మోహన్ రెడ్డిని శాశ్వతంగా ఇంట్లో కూర్చోబెట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో మండల తెదేపా కన్వీనర్ ఆనంద్, మండల తెలుగు యువత అధ్యక్షులు నాగరాజరెడ్డి, మాజీ ఎంపీటీసీ ముబారక్ తాజ్, ముత్తుకూరు మాజీ సర్పంచ్ మణి, లింగాపురం సర్పంచ్ రుద్రమూర్తి నాయుడు, నాయకులు, భానుప్రతాప్‌రెడ్డి, చలపతి, చెంగారెడ్డి, వరలక్ష్మమ్మ, సుధాకర్ రెడ్డి, వేణుగోపాల్‌నాయుడు, కష్ణారెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు లక్కనపల్లి విద్యార్థులు

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: లక్కనపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ముగ్గురు విద్యార్థులు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు తెలిపారు. విద్యార్థులు పావని, సంగీత, కీర్తి మదనపల్లి, శ్రీకాళహస్తి ప్రాంతాల్లో జరిగిన పోటీల్లో ప్రతిభ చూపి విశాఖపట్నం, ఏలూరు, వెస్ట్ గోదావరిలో జరిగే రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థులను ఉపాధ్యాయులు ంావ ాంజులం, సూర్యనారాయణ, జగదీష్, చంద్రదేఖర్, ఖాదర్ అలీ, మురళి, హేమాద్రి తదితరులు అభినందించారు.

మానసిక ఒత్తిడితో ఉపాధ్యాయుడికి అస్వస్థత

ప్రజాశక్తి-వరదయ్యపాలెం: ఉన్నతాధికారుల ఒత్తిడి, స్థానిక ప్రజల సమస్యలతో మండలంలోని ఉపాధ్యాయుడు తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. వివరాలు ఇలా ఉన్నాయి.. తాగేలి గ్రామంలో ప్రాథమిక పాఠశాల భవనం పూర్తిగా దెబ్బతినడంతో స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చొరవతో నూతన భవనానికి సంబంధించి నిధులను మంజూరు చేశారు. ఈ భవన నిర్మాణానికి సంబంధించి గత కొన్ని రోజులుగా రెండు గ్రామాల మధ్య తీవ్ర వివాదం కొనసాగుతుంది. అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులపై సమస్యపై ఎన్నోసార్లు ప్రజలకు సర్ది చెప్పే ప్రయత్నం చేసినా ఫలితం లేకపోయింది. ఈ సమస్యపై ఆ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న చిన్నయ్యను ఎంఈఓ సరస్వతి, డిఇఓ ఒత్తిడి చేయడం ప్రారంభించారు. ఆ ప్రాంత ప్రజలను ఎలాగైనా ఒప్పించి భవన నిర్మాణాన్ని ప్రారంభించేలా చూడాలని లేకపోతే తనను విధుల నుండి తొలగించే ప్రయత్నం చేస్తామని అధికార పెత్తనం చెలాయిస్తూ మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నారు. ఈ సమస్యను ఎలా పరిష్కరించాలో తెలియని ఉపాధ్యాయుడు తీవ్ర అస్వస్థతకు గురి కావడంతో 108 సాయంతో హుటాహుటిన కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించారు. ఇకనైనా ఉన్నత అధికారులు ఉపాధ్యాయుడిపై ఒత్తిడిని మానుకొని సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు. సమస్య పరిష్కరించాల్సిన అధికారులే ఉపాధ్యాయులపై కక్ష సాధించడం ఏమిటని తమ ఉపాధ్యాయుడికి ఎటువంటి ప్రాణహాని జరిగినా తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని కుటుంబ సభ్యులు హెచ్చరిస్తున్నారు.

మినుములో సస్యరక్షణతో దిగుబడులు

ప్రజాశక్తి- పిచ్చాటూరు: మండలం సిద్ధిరాజు కండ్రిగ, చెంచురాజు కండ్రిగ గ్రామాలలో నిర్వహిస్తున్న సామూహిక మొదటి తరహా ప్రదర్శన క్షేత్రాలలో భాగంగా మినుము రైతులకు సస్యరక్షణ పద్ధతులపై శిక్షణా కార్యక్రమం నిర్వహించి రైతులకు సస్య రక్షణ నిమిత్తం పురుగుమందుల పంపిణీ చేసినట్లు కే.వి.కే సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ ఎస్.శ్రీనివాసులు తెలిపారు. రైతులు మంచి దిగుబడి సాధించటానికి పాటించవలసిన యాజమాన్య పద్ధతులు గురించి వివరించారు. మండల వ్యవసాయాధికారి సంజీవ రెడ్డి , శాస్త్రవేత్తలు దివ్య, రాము కుమార్, అనూష, గ్రామ వ్యవసాయ సహాయకులు ప్రభావతి, రైతులు పాల్గొన్నారు.

ఘనంగా సీపీఐ ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి-గంగాధరనెల్లూరు: భారత కమ్యూనిస్టు పార్టీ 98వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆ పార్టీ నాయకులు సోమవారం గంగాధరనెల్లూరు బస్టాపు కూడలిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సీపీఐ ప్రధాన కార్యదర్శి నాగరాజు పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ అభివద్ధిలో తమవంతు బాధ్యతతో సహకారం అందిస్తామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి మార్కొండయ్య, మండల నాయకులు జయరాం మొదలి, రవి, బాబు, జైపాల్, బాబ్జాన్, అల్లా బకేష్, రాజ్‌కుమార్, మౌలా పాల్గొన్నారు.

19న వేమన శతక పద్య పోటీలు

ప్రజాశక్తి-పలమనేరు: వచ్చేనెల 19వ తేదీన వేమన జయంతిని పురస్కరించుకొని తెలుగు సాహిత్య, సాంస్కతిక సమితి ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు వేమన శతక పద్య పోటీలు నిర్వహించనున్నట్లు ఆ సంస్థ అధ్యక్షులు తులసినాథంనాయడు తెలిపారు. వందకు పైగా వేమన శతక పద్యాలు చెప్పగలిగే విద్యార్థులు ఈనెల 31వ తేదీలోపు పేర్లను నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. 15 మంది విద్యార్థులను ఎంపిక చేసి వారికి బహుమతులు అందిస్తామని తెలిపారు. వివరాకు ఫోన్ నంబరు 9346249011ను సంప్రదించాలని కోరారు.

రైల్వే సమస్యలపై ఎంపీ వినతి

ప్రజాశక్తి-క్యాంపస్ : తిరుపతి పార్లమెంట్ పరిధిలోని రైల్వే సమస్యల పరిష్కారంపై ఎంపీ డాక్టర్ గురుమూర్తి దష్టి సారించారు. ఈ మేరకు ఆయన కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తన పార్లమెంట్ పరిధిలోని రైల్వే సమస్యలపై కేంద్ర మంత్రి వద్ద ఎంపీ విన్నవించారు. తిరుపతి-రేణిగుంట జంక్షన్ల మధ్య తిరుచానూరు రైల్వేస్టేషన్ నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసి ప్రారంభించాలని మంత్రికి విన్నవించారు. తిరుచానూరు రైల్వేస్టేషన్ ప్రారంభమైతే తిరుపతి రైల్వేస్టేషన్‌పై రద్దీ భారం తగ్గుతుందన్నారు. తిరుచానూరు రైల్వేస్టేషన్ అనేక విద్యాసంస్థలు, ఆస్పత్రులు, పద్మావతి అమ్మవారి ఆలయం, సీఆర్ఎస్‌కు సమీపంలో ఉందన్నారు. దీంతో విద్యార్థులు, రోగులు, రైల్వే సిబ్బందికి చాలా ఉపయోగకరంగా ఉంటుందని మంత్రికి వివరించారు. అలాగే రేణిగుంట రైల్వే జంక్షన్ స్టేషన్ సమీపంలో రైల్వే బ్రిడ్జి నంబర్ 171 నుంచి 175 వరకు 1200 మీటర్ల పొడవునా తగినంత నీటి పారుదల సౌకర్యం లేదన్నారు. విద్యార్థులు, ఉద్యోగుల సౌకర్యార్థం ఉదయం, సాయంత్రం వేళల్లో రైళ్ల నిలిపేందుకు చర్యలు తీసుకోవాలని వినతిపత్రం సమర్పించారు. తన విజ్ఞాపనలపై మంత్రి సానుకూలంగా స్పందించినట్టు ఎంపీ గురుమూర్తి తెలిపారు.

క్రైం న్యూస్

గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి-సోమల: అన్నమయ్య జిల్లా కలికిరి మండలం ఫతేగడ్ పంచాయతీ కుక్కలొడ్డు గ్రామానికి చెందిన జయరాం(48) పీలేరులో పనులు ముగించుకొని ద్విచక్రవాహనంపై స్వగ్రామానికి వెళుతుండగా సదుం మండలం ఊటుపల్లి అంకాలమ్మ గుడి వద్ద సోమవారం గుర్తుతెలియని వాహనం ఢీకొని అక్కడికక్కడే మృతిచెందాడు. ఎస్ఐ మారుతి సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పీలేరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కోడిపందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి-యదమరి: మండల పరిధిలో జల్లికట్టు, కోడి పందాలు, నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని యాదమరి ఎస్సై సుమన్ తెలిపారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ నూతన సంవత్సరం, సంక్రాంతి సందర్భంగా మండల పరిధిలో జల్లికట్టు, కోడి పందాలకు ఎలాంటి అనుమతులు లేవని.. ఎవరైనా చట్టాన్ని అతిక్రమించి నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఉప ముఖ్యమంత్రిచే క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-గంగాధరనెల్లూరు: మనరెడ్డి జన సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను డిప్యూటీ సీఎం నారాయణస్వామి సోమవారం ఆవిష్కరించారు. మహదేవమంగళం గ్రామానికి సమీపంలోని సంతాన వేణుగోపాలస్వామి దేవస్థానంలో మన రెడ్డి జనసంఘం సమావేశాన్ని సంఘ అధ్యక్షులు బలరామరెడ్డి (బాబు రెడ్డి) అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా బాబురెడ్డి మాట్లాడుతూ తమ సంఘానికి మండల పరిధిలో ఐదు ఎకరాల ఖాళీ స్థలాన్ని కేటాయించాలని డిప్యూటీ సీఎంని కోరారు. ఈ స్థలంలో కమ్యూనిటీ హాల్ తో పాటు ప్రైవేటు పాఠశాలను ఏర్పాటు చేసి పేద విద్యార్థులకు విద్యావకాశాలు కల్పించేందుకు తమ సంఘం ద్వారా నిధులు అందజేయడానికి సభ్యులు సిద్ధంగా ఉన్నారన్నారు. డిప్యూటీ సీఎం నారాయణస్వామి మాట్లాడుతూ అధికారులతో మాట్లాడి మనరెడ్డి సంఘానికి ఉపయోగకరమైన స్థలం మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఆర్టీసీ వైస్ ఛైర్మన్ విజయానంద్ రెడ్డి మాట్లాడుతూ రెడ్డి సామాజిక వర్గాన్ని సామాజిక వర్గంగా కాకుండా సంఘానికి సేవ చేసే వర్గంగా ప్రజలు గుర్తిస్తున్నారని అన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి కులాలకు అతీతంగా పరిపాలన కొనసాగిస్తున్నారని.. రానున్న శాసనసభ ఎన్నికల్లో సైతం మరో పర్యాయం జగన్మోహన్ రెడ్డిని సీఎం చేయడానికి కుల, మతాలకతీతంగా అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు ఆంజనేయులురెడ్డి, కార్యదర్శి మునిరత్నంరెడ్డి, వైసీపీ నేతలు వేల్కూరు బాబురెడ్డి, చిన్నమ్మరెడ్డి, పూర్ణ చంద్రారెడ్డి, సురేంద్రరెడ్డి, వేలు మొదలి, గుణశేఖర్‌రెడ్డి, పుట్టారెడ్డి, రాజేంద్రరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, ఏకాంబరం, శంకర్ మొదలి, దేవేందర్ రెడ్డి, పలువురు రెడ్డి జన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

పేదలకు చీరల పంపిణీ

ప్రజాశక్తి-పలమనేరు: పలమనేరు పట్టణంలోని పోలీస్ క్వార్టర్స్ లైన్‌లోని చర్చిలో సోమవారం రెండోరోజు క్రిస్మస్ వేడుకలు లైట్ ఆఫ్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సంఘ ఫౌండర్ పాస్టర్ జాన్ పేద మహిళలకు చీరలు పంపిణీతో పాటు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో శామ్యూల్, దివ్య, మేరీ జాన్, సంఘ పెద్దలు పాల్గొన్నారు.

రైతులు బ్యాంక్ ఖాతాలను సరిచూసుకోవాలి

ప్రజాశక్తి-నాయుడుపేట: జనవరి నెలలో రైతుల ఖాతాలలో జమకానున్న పీఎం కిసాన్ పదమూడో విడత నిధులకు ఎంపికైన రైతులు ఒకసారి ఆధార్‌కు సంబంధించిన ఈకెవైసి, బ్యాంక్ ఖాతాలు సరిచూసుకోవాలని సోమవారం నాయుడుపేట నూతన ఏడీఏగా ఛార్జ్ తీసుకున్న ఎం.సుచంద్రప్రసాద్ అన్నారు. ఆయన మాట్లాడుతూ పీఎం కిసాన్ నిధులు జనవరిలో రైతుల ఖాతాలలో జమకానున్నాయని ఇప్పటి వరకు ఈకెవైసి చేయించుకోని రైతులు ఈ నెల 31లోగా ఈ కె వై సి చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఓ జోగి. గణేష్, వీఏఏలు పాల్గొన్నారు.

BEFORE THE MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL AT BANGALORE (SCCH-14)

M.V.C. No. 1790 / 2022

Between : Sri V. Amaranadha Naidu ...Petitioner

And : Sri Ansar Basha .A.K, And another ...Respondents

SUMMONS TO THE RESPONDENT No.1

Respondent No.1 : Sri Ansar Basha .A.K, S/o. Late S. Basha Saheb, Aged about Major, R/at. No.28-297/1, Ramnagar Colony, Chittoor, Andhra Pradesh - 517 001.

WHEREAS, the above named petitioner has instituted the above petition against the respondents claiming for compensation amount of Rs. 30,00,000/- for the injuries sustained in the road traffic accident, which was occurred on 28.01.2022 about 4.00 P.M. the petitioner was pillion rider along with the rider riding his Honda Activa bearing No. AP-03-AD-2569 when he proceeding infront of Patrapalli Tank Canal on Yadamari Gondivandlavooru Road, at that time driver of the Honda Activa bearing No. AP-03-AD-2569 riding his motor cycle with high rash and negligent manner without following traffic rules and lost control on his motor cycle and fell down on the road due to which impact the petitioner sustained grievous injuries all over the body. The Respondent No. 1 above named is hereby directed to appear before SCCH-14, Bangalore either in person or through the pleader **on 25th day of January 2023 at 11.00 AM** to defend the above case, failing which the matter will be heard ex-parte.

Given under my hand and the seal of the court on this the 23.12.2023.

By Order of the Court, Assistant Registrar, Court of Small Causes, Bangalore.

Advocate for Petitioner : **Naveen Kumar N.S. Ganesh Puttappa .M,** Advocates
No. 16, 4th Floor, R.D. Complex,
Hospital Road, Bangalore - 53.

IN THE HIGH COURT OF JUDICATURE OF ANDHRA PRADESH AT AMARAVATHI

C.R.P NO.7006 of 2018

1.Hulidepali Negendra Prasad
2.Smt Hulidepalli Lalitha ...Petitioners
Vs
Smt S.Ramathilakam and others ..Respondents

NOTICE RESPONDENTS No.3,12,14,15,17,18,22,23 AND 25

To
R-3.GANDRAJUPALLIADINARAYANARAO
S/o Late G.Nagaraja Rao, Retired Employee, resident of Door No.23-48-3.High School Street, Punganur Town and Mandal,Chittoor District.
R-12.BATHALAPALLI SARADAMMA,
W/o Late B.Mohan Rao, Retired Employee, residing at D.No.A/28,Madura Nagar, S.R.Nagar, Hyderabad-38
R-14.BATHALAPALLI SREEKANTH
S/o Late B.Mohan Rao, Private Employee, residing at D.No.A/28,Madura Nagar, S.R.Nagar, Hyderabad-38
R-15.BATHALAPALLI MANJUNATH
S/o Late B.Mohan Rao, Private Employee, residing at D.No.A/28,Madura Nagar, S.R.Nagar, Hyderabad-38
R-17. PAIDIPATI SREEMATHI
W/o Satya Changala Rao, D.No.1-612, Brahmin Street,Tadipatri Road, Bathalapalli Village and Mandal, Ananthapuramu District
R-18.BATHALAPALLI RAMACHANDRA RAO
S/o Late Lakshmikantha Rao, Flat No.102,Rajahamsa Palace, Near A.P.S.R.T.C Bustand, Ananthapuram City and District.
R-22.CHENNASAMUDRAM RAMAMURTHY
S/o Late C.Subbarayappa,Gundugallu Village, via Kolamasanapalle-517432,Punganur Mandal, Chittoor District.
R-23.SMT RAMANNA KASTHURI(DIED)
R-25. SMT. NATTURI RAMADEVI
W/o Late S.Satyanarayana, C/o P.Satya Chengala Rao, D.No.1-612,Brahmin Street, Tadipatri Road,Bathalapalli Village and Mandal,Ananthapuram District.

Sir/Madam
Please take notice that the above CRP No.7006 /2018 filed by the above petitioner challenging the orders of the Lower court i.e Hon'ble IX Addl.District Judge,Chittoor in **I.A.No.86/2018 in O.S.No.38/2015** and same is posted to 05-01-2023 for your appearance. Hence you are hereby informed to appear before the above said court on **05-01-2023 at 10.30 A.M** and file your objections if any, either in person or through an advocate. Otherwise the matter will be heard in your absence.
//BY ORDER OF THE COURT//

Sd/- VANGALA SAILAJA
Advocate for Petitioner
High Court of AP,Vijayawada

IN THE HIGH COURT OF JUDICATURE OF ANDHRA PRADESH AT AMARAVATHI

C.R.P NO.2896 of 2018

1.Hulidepali Negendra Prasad
2.Smt Hulidepalli Lalitha ...Petitioners
Vs
Smt S.Ramathilakam and others ..Respondents

NOTICE RESPONDENTS No.3,12,14,15,17,18,22,23 AND 25

To
R-3.GANDRAJUPALLIADINARAYANARAO
S/o Late G.Nagaraja Rao, Retired Employee, resident of Door No.23-48-3.High School Street, Punganur Town and Mandal,Chittoor District.
R-12.BATHALAPALLI SARADAMMA,
W/o Late B.Mohan Rao, Retired Employee, residing at D.No.A/28,Madura Nagar, S.R.Nagar, Hyderabad-38
R-14.BATHALAPALLI SREEKANTH
S/o Late B.Mohan Rao, Private Employee, residing at D.No.A/28,Madura Nagar, S.R.Nagar, Hyderabad-38
R-15.BATHALAPALLI MANJUNATH
S/o Late B.Mohan Rao, Private Employee, residing at D.No.A/28,Madura Nagar, S.R.Nagar, Hyderabad-38
R-17. PAIDIPATI SREEMATHI
W/o Satya Changala Rao, D.No.1-612, Brahmin Street,Tadipatri Road, Bathalapalli Village and Mandal, Ananthapuramu District
R-18.BATHALAPALLI RAMACHANDRA RAO
S/o Late Lakshmikantha Rao, Flat No.102,Rajahamsa Palace, Near A.P.S.R.T.C Bustand, Ananthapuram City and District.
R-22.CHENNASAMUDRAM RAMAMURTHY
S/o Late C.Subbarayappa,Gundugallu Village, via Kolamasanapalle-517432,Punganur Mandal, Chittoor District.
R-23.SMT RAMANNA KASTHURI(DIED)
R-25. SMT. NATTURI RAMADEVI
W/o Late S.Satyanarayana, C/o P.Satya Chengala Rao, D.No.1-612,Brahmin Street, Tadipatri Road,Bathalapalli Village and Mandal,Ananthapuram District.

Sir/Madam
Please take notice that the above CRP No.2896 /2018 filed by the above petitioner challenging the orders of the Lower court i.e Hon'ble IX Addl.District Judge,Chittoor in **I.A.No.44/2017 in O.S.No.38/2015** and same is posted to 05-01-2023 for your appearance. Hence you are hereby informed to appear before the above said court on **05-01-2023 at 10.30 A.M** and file your objections if any, either in person or through an advocate. Otherwise the matter will be heard in your absence.
//BY ORDER OF THE COURT//

Sd/- VANGALA SAILAJA
Advocate for Petitioner
High Court of AP, Vijayawada